నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
02.

**ఆహార శుద్ధి పరిశ్రమలు**

మహిళా శక్తి పథకం కింద తెలంగాణలో భారీ ఎత్తున ఆహార శుద్ధి యూనిట్లు ఏర్పాటు చేయనున్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా రానున్న మూడేళ్లలో 2500 పరిశ్రమల ఏర్పాటుకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రతిపాదనలను రూపొందించింది. దీనికి ఇక్రిశాట్ సహాయం చేయనుంది.

nipuna
Every Wednesday Free Supplement
2 ఏప్రిల్ 2025
పేజీలు 8

# తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖచిత్రం-2025

## స్థూల ఆర్థిక ధోరణులు

- అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) ప్రపంచ జీడీపీ వృద్ధి రేటు 2024, 2025లో 3.2 శాతంగా అంచనా వేసింది.
- 2023-24లో భారత జీడీపీ వృద్ధి రేటు 9.2 శాతంగా, 2024-25లో భారత జీడీపీ వృద్ధి రేటు 6.4 శాతంగా నమోదయ్యింది (స్థిర ధరల ప్రకారం).
- ప్రస్తుత ధరల వద్ద భారతదేశ జీడీపీ 2023-24లో రూ. 3,01,22,956 కోట్లు కాగా, తెలంగాణ రాష్ట్ర (జీఎస్‌డీపీ) స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి రూ. 14,64,378 కోట్లు.
- ప్రస్తుత ధరల వద్ద భారత స్థూల దేశీయ ఉత్పత్తి (జీడీపీ) 2024-25లో రూ. 3,31,03,215 కోట్లు కాగా, తెలంగాణ రాష్ట్ర జీఎస్‌డీపీ రూ. 16,12,579 కోట్లు.
- స్థిర ధరల వద్ద భారత జీడీపీ 2023-24లో రూ. 1,76,50,591 కోట్లు కాగా, తెలంగాణ రాష్ట్ర జీఎస్‌డీపీ రూ. 7,64,900 కోట్లు.
- స్థిర ధరల వద్ద భారత జీడీపీ 2024-25లో రూ. 1,87,95,095 కోట్లు కాగా, తెలంగాణ రాష్ట్ర జీఎస్‌డీపీ రూ. 8,16,835 కోట్లు.

**తలసరి ఆదాయం**

| | ప్రస్తుత ధరలు | స్థిర ధరలు |
|---|---|---|
| **2023-24** | | |
| భారతదేశం | రూ. 1,88,892 | రూ. 1,08,786 |
| తెలంగాణ | రూ. 3,46,457 | రూ. 1,77,000 |
| **2024-25** | | |
| భారతదేశం | రూ. 2,05,579 | రూ. 1,14,705 |
| తెలంగాణ | రూ. 3,79,751 | రూ. 1,87,912 |

పోటీ పరీక్షల ప్రత్యేకం
ఎకానమీ

- దేశంలో ప్రస్తుత ధరల ప్రకారం 2023-24లో తలసరి ఆదాయ వృద్ధి రేటు 11.7 శాతంగా, 2024-25లో 8.8 శాతంగా నమోదయ్యింది.
- దేశంలో స్థిర ధరల ప్రకారం 2023-24లో తలసరి ఆదాయ వృద్ధి రేటు 8.6 శాతంగా, 2024-25లో 5.4 శాతంగా నమోదయ్యింది.
- తెలంగాణ రాష్ట్రంలో 2024-25లో ప్రస్తుత ధరల ప్రకారం తలసరి ఆదాయ వృద్ధి రేటు 9.6 శాతంగా, స్థిర ధరల వద్ద తలసరి ఆదాయ వృద్ధి రేటు 6.2 శాతంగా నమోదు చేసింది.
- 2024-25లో తెలంగాణ తలసరి ఆదాయం ప్రస్తుత, స్థిరధరల వద్ద వరుసగా అఖిల భారత తలసరి కంటే 1.8, 1.6 రెట్లు ఎక్కువగా ఉంది.

**2024-25లో భారతదేశ జీడీపీ వివిధ రంగాల వాటా (ప్రస్తుత ధరల వద్ద)**

| రంగం | వాటా | వృద్ధి రేటు |
|---|---|---|
| ప్రాథమిక | 19.8 శాతం | 5.5 శాతం |
| ద్వితీయ | 22.5 శాతం | 7.6 శాతం |
| తృతీయ | 55 శాతం | 11.9 శాతం |

**2024-25లో తెలంగాణ రాష్ట్ర జీఎస్‌వీపీ (స్థూల రాష్ట్ర విలువ ఉత్పత్తి)లో వివిధ రంగాల వాటా (ప్రస్తుత ధరల వద్ద)**

| రంగం | వాటా | వృద్ధి రేటు |
|---|---|---|
| ప్రాథమిక | 17.3 శాతం | 10.1 శాతం |
| ద్వితీయ | 16.4 శాతం | 6.6 శాతం |
| తృతీయ | 66.3 శాతం | 10.7 శాతం |

**తెలంగాణ రాష్ట్రంలో రంగా వారీగా ఉపాధి (2023-24)**

ప్రాథమిక రంగం- 42.7 శాతం
పారిశ్రామిక రంగం- 22.5 శాతం
సేవల రంగం- 34.8 శాతం

- 2024-25కు రాష్ట్ర ముందస్తు అంచనా ప్రకారం ప్రస్తుత ధరల వద్ద ప్రాథమిక రంగ జీఎస్‌వీఏ రూ. 2,56,498 కోట్లుగా అంచనా వేశారు. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 5.5 శాతం వృద్ధిని నమోదు చేసింది. రాష్ట్ర జీఎస్‌వీఏలో వాటా 17.3 శాతం సహకారం ఉంది.

**2024-25లో ప్రస్తుత ధరల ప్రకారం రాష్ట్ర జీఎస్‌వీఏలో ప్రాథమిక రంగం అనుబంధ రంగాల వాటా**

పంటలు- 41.6 శాతం
పశుపోషణ- 40.1 శాతం
అడవులు- 2.3 శాతం
మత్స్య ఉత్పత్తులు- 2.7 శాతం
గనులు, తవ్వకాలు- 13.3 శాతం

**ద్వితీయ రంగం**

- 2024-25కు రాష్ట్ర ముందస్తు అంచనా ప్రకారం ప్రస్తుత ధరల వద్ద ద్వితీయ రంగ జీఎస్‌వీఏ రూ. 2,43,081 కోట్లుగా అంచనా వేసింది. ఇది గతేడాదితో పోలిస్తే 7.6 శాతం వృద్ధిని నమోదు చేసింది. రాష్ట్ర జీఎస్‌వీఏలో వాటా 16.4 శాతంగా నమోదయ్యింది.
- 2024-25లో ప్రస్తుత ధరల ప్రకారం ద్వితీయ రంగంలో జీఎస్‌వీఏలో ఉప రంగాల వాటా

1) తయారీ రంగం- 54.3 శాతం
2) విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా, ఇతర యుటిలిటీ- 12.5 శాతం
3) నిర్మాణ రంగం- 33.2 శాతం

**తృతీయ రంగం**

- 2024-25లో రాష్ట్ర ముందస్తు అంచనా ప్రకారం ప్రస్తుత ధరల వద్ద తృతీయ రంగం జీఎస్‌వీఏ రూ. 9,83,529 కోట్లుగా అంచనా వేశారు. ఇది గతేడాదితో పోలిస్తే 11.9 శాతం వృద్ధిని నమోదు చేసింది. రాష్ట్ర జీఎస్‌వీఏలో వాటా 66.3 శాతంగా నమోదైంది.

**జీఎస్‌వీఏలో ఉప రంగాల వారీగా వాటా (ప్రస్తుత ధరల వద్ద)**

1) వర్తకం, మరమ్మతులు, హోటళ్లు, రెస్టారెంట్స్- 27.4 శాతం
2) రవాణా, నిల్వ, కమ్యూనికేషన్, బ్రాడ్‌కాస్టింగ్- 11.3 శాతం
3) ఆర్థిక సేవలు- 7.5 శాతం
4) రియల్ ఎస్టేట్, నివాస గృహాల యాజమాన్యం, ప్రొఫెషనల్ సేవలు- 37.5 శాతం
5) ప్రజాపాలన- 4.3 శాతం
6) ఇతర సేవలు- 11.9 శాతం



**2023-24లో ప్రస్తుత ధరల వద్ద స్థూల జిల్లా దేశీయ ఉత్పత్తి (జీడీడీపీ)**
**ఎక్కువగా, తక్కువగా ఉన్న జిల్లాలు**

| అత్యధికం | జీడీడీపీ |
|---|---|
| 1) రంగారెడ్డి | రూ. 3,17,898 కోట్లు |
| 2) హైదరాబాద్ | రూ. 2,57,949 కోట్లు |
| 3) మేడ్చల్-మల్కాజిగిరి | రూ. 1,04,710 కోట్లు |
| 4) సంగారెడ్డి | రూ. 65,190 కోట్లు |
| 5) నల్లగొండ | రూ. 53,771 కోట్లు |
| **అత్యల్పం** | |
| 33) ములుగు | రూ. 8,873 కోట్లు |
| 32) జయశంకర్ భూపాలపల్లి | రూ. 12,932 కోట్లు |
| 31) కుమ్రంభీం ఆసిఫాబాద్ | రూ. 13,700 కోట్లు |
| 30) నారాయణ పేట | రూ. 13,818 కోట్లు |
| 29) రాజన్న సిరిసిల్ల | రూ. 13,981 కోట్లు |



**2023-24లో ప్రస్తుత ధరల్లో అత్యధిక తలసరి ఆదాయం గల జిల్లాలు**

1) రంగారెడ్డి- రూ. 10,55,913
2) హైదరాబాద్- రూ. 5,54,105
3) సంగారెడ్డి- రూ. 3,45,478
4) మేడ్చల్ మల్కాజ్‌గిరి- రూ. 3,43,130
5) భద్రాద్రి కొత్తగూడెం- రూ. 3,21,281

**తక్కువ జిల్లాలు**

33) వికారాబాద్- రూ. 1,98,401
32) హనుమకొండ- రూ. 1,99,496
31) జగిత్యాల- రూ. 2,05,273
30) నారాయణ పేట- రూ. 2,07,784
29) మహబూబాబాద్- 2,12,232

**ద్రవ్యోల్బణం**

- 2023-24లో తెలంగాణ రాష్ట్రంలో ద్రవ్యోల్బణ రేటు 6.36 శాతంగా, దేశంలో 5.36 శాతంగా నమోదయ్యింది.
- 2024, ఏప్రిల్ నుంచి 2025, జనవరి వరకు తెలంగాణ రాష్ట్రంలో ద్రవ్యోల్బణ రేటు 4.2 శాతంగా, దేశంలో 4.9 శాతంగా నమోదయ్యింది.

**ఉపాధి**

**లేబర్ ఫోర్స్ పార్టిసిపేషన్ రేట్ (ఎల్‌ఎఫ్‌పీఆర్) 2023-24**

- ఎల్‌ఎఫ్‌పీఆర్ ఉపాధి పొందుతున్న లేదా ఉపాధి కోసం వెదుకుతున్న వయోజన, పని చేసే వయసు జనాభా (15 నుంచి 59 సంవత్సరాల మధ్య) శాతాన్ని లెక్కిస్తుంది.
- పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్‌ఎఫ్‌ఎస్) ప్రకారం 2023-24లో తెలంగాణలో 68.7 శాతం ఎల్‌ఎఫ్‌పీఆర్‌ని కలిగి ఉంది. ఇది జాతీయ స్థాయిలో 64.3 శాతంగా ఉంది.
- దేశంలో ఎల్‌ఎఫ్‌పీఆర్ గ్రామాల్లో 67.6 శాతంగా, పట్టణాల్లో 57 శాతంగా నమోదయ్యింది.
- తెలంగాణలో ఎల్‌ఎఫ్‌పీఆర్ గ్రామాల్లో 75 శాతంగా, పట్టణాల్లో 59.5 శాతంగా నమోదయ్యింది.
- తెలంగాణ గ్రామీణ, పట్టణ ఎల్‌ఎఫ్‌పీఆర్ రెండు కూడా దేశం మొత్తం కంటే 7.4 శాతం, 2.5 శాతం అధికంగా ఉంది (గ్రామాలు-పట్టణాల్లో).
- జాతీయ మహిళా ఎల్‌ఎఫ్‌పీఆర్ 45.2 శాతంతో పోలిస్తే తెలంగాణ మహిళ ఎల్‌ఎఫ్‌పీఆర్ 52.7 శాతంగా ఉంది.
- జాతీయ స్థాయిలో పురుష ఎల్‌ఎఫ్‌పీఆర్ 83.5 శాతంగా ఉంటే తెలంగాణ పురుష ఎల్‌ఎఫ్‌పీఆర్ 85.3 శాతంగా ఉంది.
- 2023-24లో జాతీయ స్థాయిలో వర్కర్ పాపులేషన్ రేషియో (డబ్ల్యూపీఆర్) 62.1 శాతంగా, తెలంగాణ రాష్ట్రంలో డబ్ల్యూపీఆర్ 65.2 శాతంగా నమోదైంది.
- జాతీయ స్థాయిలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో డబ్ల్యూపీఆర్ 65.7 శాతం, 53.9 శాతంగా, తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 72.2 శాతంగా, 55 శాతంగా నమోదైంది.
- జాతీయ మహిళా డబ్ల్యూపీఆర్ 43.7 శాతంగా, పురుషుల డబ్ల్యూపీఆర్ 80.6 శాతంగా, తెలంగాణ రాష్ట్రంలో మహిళా డబ్ల్యూపీఆర్ 49.9 శాతంగా, పురుష డబ్ల్యూపీఆర్ 81 శాతంగా నమోదైంది.

**నిరుద్యోగ రేటు**

- పీఎల్‌ఎఫ్‌ఎస్ డేటా 2023-24 ప్రకారం పని చేసే వయసు జనాభా (15-19 సంవత్సరాలు) తెలంగాణలో నిరుద్యోగ రేటు భారతదేశం కంటే అధికంగా ఉంది. జాతీయ స్థాయిలో పోలిస్తే తెలంగాణ గ్రామీణ, పట్టణ ప్రాంతాలు రెండింటిలోనూ నిరుద్యోగం ఎక్కువే.
- జాతీయ స్థాయిలో నిరుద్యోగిత రేటు 3.5 పాయింట్లు ఉండగా, తెలంగాణలో 5.1 పాయింట్లు నమోదయ్యింది.
- జాతీయ స్థాయిలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగిత రేటు 2.8, 5.4 పాయింట్లుగా నమోదు కాగా, తెలంగాణలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగిత రేటు 3.8, 7.6 పాయింట్లుగా నమోదైంది.
- జాతీయ స్థాయిలో భారతదేశంలో పురుష, మహిళా నిరుద్యోగిత రేటు 3.5, 3.4 శాతాలుగా, తెలంగాణలో పురుష, మహిళా నిరుద్యోగిత రేటు 5 శాతంగా నమోదయ్యింది.
- తెలంగాణ ఆర్థికాభివృద్ధి కోసం సంక్షేమ కార్యక్రమాలను దీర్ఘకాలిక వృద్ధి వ్యూహాల్లో మిళితం చేస్తుంది. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, ప్రభుత్వ శిక్షణ నియామక వంటి కార్యక్రమాల ద్వారా యువత ఉపాధిపై రాష్ట్రం దృష్టి సారించింది.

**మాదిరి ప్రశ్నలు**

1. తెలంగాణ రాష్ట్ర 2024-25లో ప్రస్తుత ధరల ప్రకారం తలసరి ఎంత?
   1) రూ. 3,79,751
   2) రూ. 3,69,751
   3) రూ. 3,89,751
   4) రూ. 3,59,751
2. 2024-25లో ప్రస్తుత ధరల వద్ద ప్రాథమిక రంగంలో రాష్ట్ర జీఎస్‌వీఏలో ఏ ఉప రంగం ఎక్కువ వాటా కలిగి ఉంది?
   1) పశుపోషణ 2) అడవులు
   3) పంటలు 4) మత్స్య ఉత్పత్తులు
3. ప్రస్తుత ధరల వద్ద 2023-24లో స్థూల జిల్లా దేశీయ ఉత్పత్తి ఎక్కువగా ఉన్న తొలి మూడు జిల్లాలను గుర్తించండి?
   ఎ. రంగారెడ్డి బి. హైదరాబాద్
   సి. మేడ్చల్ మల్కాజిగిరి డి. సంగారెడ్డి
   1) ఎ, బి, డి 2) ఎ, బి, సి
   3) ఎ, సి, బి 4) ఎ, డి, బి
4. పీరియాడికల్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్‌ఎఫ్‌ఎస్) ప్రకారం 2023-24లో జాతీయ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో లేబర్ ఫోర్స్ పార్టిసిపేషన్ రేటు ఎంత ఉంది?
   1) 68.7 శాతం, 64.3 శాతం
   2) 64.3 శాతం, 68.7 శాతం
   3) 67.7 శాతం, 65.3 శాతం
   4) 65.3 శాతం, 67.7 శాతం
5. 2024-25లో ప్రస్తుత ధరల వద్ద తెలంగాణ తలసరి ఆదాయం ఎంత?
   1) రూ. 3,79,751
   2) రూ. 3,46,457
   3) రూ. 3,69,751
   4) రూ. 3,56,457

**సమాధానాలు**

1-1, 2-3, 3-2, 4-2, 5-1.

పన్నాల
శ్రవణ్ కుమార్
ఎకానమీ ఫ్యాకల్టీ
Epitome IAS
అశోక్‌నగర్, హైదరాబాద్
7095606638/39

